


# విచలిత

"ఊర్వశి"



ఎవరో కవి అన్నట్టు, మనం అనుకున్నది అనుకున్నట్టుగా జరిగినా మనసుకు బాధే మన మనుకున్నది మన మనుకున్నట్టు జరగకపోయినా మనసుకు బాధే నిజానికి అలాంటి పరిస్థితే ఏర్పడింది లలితకి.

కిటికీముందు; కిటికీ ఊచల కావ్చి ఉంచిన అద్దంలోకి చూస్తూ తిలకం దిద్దుకుంటున్న లలితకు ప్రక్కింటి అతను తనవైపే రిమ్‌లెస్ కూలింగ్ గ్లాసెస్‌నుండి చూడటం కనిపించింది. "ఛీ! ఛీ! ఏం మనిషి!" అనుకుంది లలిత కిటికీ ప్రక్కకు వెళ్ళిపోతూ ప్రతీరోజులాగే ప్రతీరోజులాగే ఎప్పటిలాగ అతడు తనవైపు చూస్తున్నాడో లేదో అని కిటికీ సందులోనుండి చూచింది లలిత. ప్రతీరోజు లాగే మేడ మీద కిటికీలోంచి చూస్తున్నాడతను కిటికీ దిగువుగా ఉండటంచేత అతను కూర్చునే కుర్చీ అతని ముందున్న టేబిలు టేబిల్‌ముందున్న ఫ్లవర్‌వాజ్ స్పష్టంగా కనిపిస్తాయి లలితకి.

దిద్దుకుంటున్న తిలకాన్ని మరొకసారి సరిచేసికొని, చీరమార్చుకోవటంలో లీనమైంది లలిత ప్రక్కింటి కిటికీవైపు చూడకుండా. లంగా మార్చుకుంటూ ప్రక్కింటి కిటికీవైపే చూసింది లలిత. అతడు అలానే చూస్తున్నాడు. గబగబా జాకెట్టు మార్చుకుంటూ "ఛీ! ఛీ! ఏం మనిషి? ఇతనికి సిగ్గులేదూ? ఎందుకలా తనవైపుచూస్తాడు?" అనుకొంది లలిత.

అంతలోనే లలితను ఎవరో ప్రశ్నించినట్టయింది. "పోనీ నీవైనా ఆ గోడ ప్రక్కకు పోయి బట్టలు మార్చుకోకూడదూ? కిటికీ ఎదురుగానే నిలబడి జాకెట్టు తొడుగుకోవాలా? ఆ చీర ప్రక్కకుపోయి కట్టుకోకూడదూ? అవి.

"నేనెందుకు వెళ్ళాలి? మనిషి అన్న తరువాత సిగ్గుండక్కరలేదూ? 'అయ్యో! ఆమె ఆడది. పాపం ఉన్నది ఒక్కటే

గది. అక్కడకాక మరింక ఎక్కడికి పోతుంది?' - అన్న ఆలోచన ఉండక్కరలేదూ? ఛీ! ఛీ! ఏం మగాళ్ళు! ఆడది ఒంటిగా కనిపిస్తేచాలు కళ్ళతో తినేస్తారు" అనుకొంది లలిత

"బట్టలు మార్చుకోడానికి మరుగు లేక, స్నానం చేయడానికి మరుగు లేక, పడుకోడానికిమరుగు లేకపోయిన తరువాత ఈ ఇల్లు ఉంటేనేం? లేకుంటేనేం? ఇల్లుచిన్నది. ఉన్నవి మూడేమూడు గదులు ముందుగది ఆయనది. రెండోగది పడకగది. మూడోది వంటగది. దేవుడు గది సామాను పెట్టుకొనేగది, అన్నింటికి అదే అసలే అతనుండేది మేడమీద గదిలో. ఇంట్లో ఏం జరుగుతున్న అంతా బట బయలే. ఇల్లు మార్చేయమని చెప్పాలి ఆయనతో. ఈ ఇంటికివచ్చి రెండునెలలు కూడా కాలేదు. అప్పుడే ఇల్లు మార్చేయమంటే ఎలా? అని కోప్పడతారు. కోపగిస్తే కోపగించనీ! ఈ ఇంట్లో ఉండటం మాత్రం కష్టం బాబూ" అనుకుంది ప్రతీరోజులాగే లలిత.

ఒక్కొక్కరోజనిపిస్తుంది- "లలితకు అతన్ని అనేకన్నా నేనే సరుకు పోతే పోలే!" అని. అలా అనుకున్నప్పుడల్లా చాటుకు పోయే బట్టలు మార్చుకునేది లలిత. అలాంటప్పుడు మాత్రం అతన్ని ఏడిపించ బుద్ధయ్యేది లలితకి. తనుబట్టలు మార్చుకుంటున్నట్టు అతనికి తెలియజేయడానికి విప్పేసిన చీరను, జాకెట్టును అతని కనిపించేటట్టు గిరవాటు వేసేది. ఆ సమయంలో అతని కళ్ళలో ఉండే ఉద్వేగాన్ని కనులారా చూడాలని ఉండేది లలితకు. అతని దృష్టి కందక తాను సంచరిస్తూంటే. అతని కన్నుల్లో కలిగే ఆతృతను చూడాలి అనుకొనేది లలిత. కాని ఆ కిటికీ ప్రక్కకు పోయిన రోజున మాత్రం ఏదో వెలితిగా ఉండేది లలితకు. మళ్ళా మర్నాడు మామూలే!.

తనివితీర నాలుగు బిందెలనీళ్ళతో స్నానం చేస్తేగాని తృప్తి ఉండేదికాదు లలితకు. అలా స్నానం చేసే లలితకు అతడొక అవరోధం. అలా లలితస్నానం చేసే సమయంలో అదే కిటికీదగ్గర, కూర్చుని అలానే చూస్తాడతను. లలిత ప్రాణం ఉస్సూరనేది.

ఎందుకలా ఉస్సూరంటావు? నీకసలు బుద్ధిలేదు. అలా పంపు దగ్గర గంటల కొలది నిలబడి స్నానం చేయడం తప్పుకాదూ? స్నానం చేస్తూ పదిసార్లు శరీరంలోని వంపుసొంపులను చూసుకొని అందగత్తెనని మురిసిపోవడం ఎందుకు? పంపుప్రక్కనున్న చెట్టుచాటుకుపోయి కూర్చుని, తడిసిన చీర కట్టుకుని ఒళ్ళంతా కప్పుకొని స్నానం చేస్తేపోలే! ముఖానికి సబ్బురాసుకుంటూన్నా ఒయ్యారమేనాయె; నీళ్ళచెంబు ఎత్తి ఒంటిమీద పోసికున్నా ఒయ్యారమేనాయె; బట్టలు పిండుకుంటున్నా ఒయ్యారమే నాయే; నడిస్తే ఒయ్యారం; కూర్చుంటే ఒయ్యారం; ఆ విధంగా ఉంటే ఏ మగాడు మాత్రం కళ్ళుమూసుకొని ఉండగలడు? నీ వైనా ఆ మాత్రం ఆలోచించ వద్దూ?" అని ఎవరో చెప్పినట్టు అయ్యేది లలితకు అలా మనసుకు

తోచిననాడు" నేనే సర్దుకుంటే పోతే! నాదే తప్పు" అని అనుకునేది లలిత.

మనసలా చెప్పిన రోజున చెట్టుచాటుకు పోయి గుట్టుగా స్నానం చేసేది లలిత. అతని కళ్ళకందని తానా విధంగా స్నానం చేస్తుంటే, తనకోసం వెతికే అతని మనసులో భావాలు ఏ విధంగా ఉంటాయో చూడాలనిపించేది లలితకి.

అజంతా సుందరి భంగిలోను నిలబడి. బుగ్గన కుడిచేతి చూపుడు వ్రేలుంచుకొని చూడలేదన్నట్టుగా, అతన్ని చూచేది రెండు క్షణాలు. కాని అంత తక్కువ కాలంలో అతని మనోభావాలు కనిపెట్టటం సాధ్యమయ్యేదికాదు లలితకి. కాని ఆ రోజు మాత్రం చాల నిరుత్సాహంగా ఉండేది లలితకి. ఏ పని చేస్తూన్నా పరధ్యానంగా ఉండేది. మనసుకేదో లోటు కనిపించేది. మర్నాటినుండి మామూలే.

ఈ ఇలు నాది. ఈ కిటికీ నాది. నా యిష్టమొచ్చినట్టు ఉంటాను. అతని కెందుకు మధ్య" అనుకొనేది లలిత.

ఆరోజు ఉదయం స్నానంచేస్తూ యథావిధిగా చూసింది లలిత కిటికీ వైపు. కాని యథావిధిగా కనిపించే అతను కనిపించలేదు కిటికీముందు కుర్చీ ఖాళీగా ఉంది." ఏమిటబ్బా! ఈ రోజు! ఎక్కడో ఇళ్ళకాలటమో, కుంభవృష్టిగా వర్షం పడటమో జరుగుతుంది కాబోలు." అనుకుంది లలిత స్నానంచేస్తూ, ప్రతీరోజుకన్నా ఎక్కువగానే కిటికీ వైపు చూసింది. అతను కనిపించలేదు.

ఎక్కడీ కెళ్ళాడబ్బా! అని అనుకుంటూ స్నానం ముగించింది లలిత.

ఆ రోజు ప్రతీరోజుకన్నా అరగంట ఆలస్యమైంది స్నానం చేయటం. వంట చేస్తునే పదిసార్లు చూసింది లలిత కిటికీ వైపు. అతను కనిపించలేదు. ఆ రోజు వంటకూడా ఆలస్యమైంది. లలితభర్త సుందరం భోజనం చేయకండానే పోవలసి వచ్చిందానాడు. భర్త భోజనం చేయకండ వెళ్ళటం బాధనిపించింది లలితకి తనని బాగా తిట్టుకుంది. వంట పూర్తిచేసి భోజనం కేరియర్‌లో సర్ది, ఆఫీసుకు పంపించి. భోజనానికి కూర్చుంది. భోజనంసహించలేదు లలితకి. నిద్రకోసం మంచంమీద వ్రాలినా లలితకు నిదుర రాలేదు. పదిసార్లు కిటికీ వెపు చూసింది. అతను కనిపించలదు నిద్రరాక మంచంపై దొర్లుతూ అనుకుంది లలిత" అతడేమయ్యాడు! ఎక్కడికివెళ్ళాడు! కనిపించడేం? జ్వరంగాని వచ్చిందా; అసలే ఒంటరీ. జ్వరంవస్తే కష్టమేనే. అలాయితే అతనికెవరు చేస్తారు పాపం? వంటమనిషి ఎవరో ఉన్నట్టున్నాడు. అతనే కాఫీకాచియిస్తాడు కాబోలు. జ్వరం ఎలాఉందో ఏమిటో! ఎక్కువగానే వచ్చి ఉంటుంది. మాటాడలేకండ ఉండి వుంటాడు. ఏ మాత్రం కదలగలిగినా కిటికీ దగ్గరకు వచ్చేవాడే. ఛీ!ఛీ! ఏమిటిది? తాను పరాయి మగాడి గురించి అంతలా ఆలోచిస్తుందేమిటి? అతని మీద మమతెందుకు? అతను తనకేమన్నా బంధువా? అతనేమయితే తనకేం? పైగా ప్రతీ

రోజు నావైపు.... ఛీ! అతని గురించి ఆలోచించటమేమిటి? తనకు బుద్ధిలేక పోతేసరి. అతనికేమయితే నేం? అతనేమయితే నేం! అంటూ మంచినీళ్ళు త్రాగటానికి వంటింటిలో కెళ్ళింది. మంచినీళ్ళు త్రాగుతూ చూడ కూడదనుకుంటూనే వంటింటి కిటికీలోంచి చూసింది. ఆ కిటికీ దగ్గర ఎవరూ లేరు "అయ్యో! పాపం! జ్వరం బాగా నేవచ్చి ఉంటుంది." అనుకుంది లలిత. మంచం మీద వాలుతూ అతని గురించే ఆలోచిస్తున్న లలిత మళ్ళా అనుకుంది.

ఛీ! ఛీ! ఎందుకు తనలా ఉదయం నుండీ అతని గురించే ఆలోచిస్తోంది? అతడేం మంచి మనిషని? నిజంగా అతను మేడమీదనుండి చూస్తున్నట్టు ఆయనకు చెప్పివుంటే బాగా బుద్ధిచెప్పే వారే. ఒంటిగా నున్న ఆడదానివైపు చూస్తే ఏమవుతుందో తెలిసేది అబ్బాయి గారికి. లేకపోతే రోజంతా పని పాటులేక అలా చూడటం తప్పుకాదూ? తను స్నానం చేస్తుంటే చూపులన్నీ తనమీదే. బట్టలు మార్చుకున్నా చూపులన్నీ తనమీదే. ఏం మంచి తనామబ్బా ఇది! నిజంగా దేవుడనే వాడుంటే చూస్తూ వూరుకుంటాడా? ఇలాంటి వాళ్ళను శిక్షించడా? సిగ్గులేక తనవైపే చూచే అతని రెండు కళ్ళూ గుడ్డయిపోవూ? దేవుడు లేడూ? చూస్తూ ఊరుకుంటాడా? అయ్యయ్యో! ఏమిటిది? అతని కళ్ళు పోవాలని శపించు తోందేమిటి? ఇంతవరకూ జరిగిందేదో జరిగింది. అందుకు సాటి మానవుడిని


చదవండి! చందాదారులుగా చేరండి




ఆంధ్రప్రదేశ్‌నుండి వెలువడుతున్న ఏకైక స్త్రీల సచిత్ర మాసపత్రిక.

★ ప్రతి ఇంటా ఉండతగిన పత్రిక శ్రీమతులు.

★ కుటుంబంలోనివారంతా చదువవలసిన పత్రిక శ్రీమతులు.

నేడే మీరు చందాదార్లుగా చేరండి

చందా వివరాలు :

సం॥చందా 12—00

ఆరుమాసాలకు 7—00

వివరాలకు:
మేనేజర్, శ్రీమతులు
విజయవాడ–2

దేవుని తరపున శపించటం మంచిదా? అసలే పాపం జ్వరంతో బాధపడుతు న్నాడు. ఇంతకీపాపం అతని కెలాఉందో ఏమిటో. తప్పంతా తనదే. మగాడిని బాగుచేసేదైనా పాడుచేసేదైనా ఆడదే. తా నెందుకు అతనివైపు చూడాలి? అందుకే అతను చూచాడు. తప్పేముంది అద్దంలో చూస్తూ తిలకం దిద్దుకుంటూ, కిటికీముందు నిల్చుని తానెందుకు పదిసార్లు ఒళ్ళు విరుచుకుంటూ పదిసార్లు అతని ముఖం ముందునుండే తిరగాలి? ఆ కిటికిముందే బట్టలు మార్చుకోవటం జడ వేసికోవటం ఎందుకు చేయాలి, స్నానం చేస్తూ అతని చూస్తున్నాడే మోనని పదే పదే తానెందుకు చూడాలి? అవి మంచి పనులా? అతన్ని తను శపించవచ్చునా? వద్దువద్దు. అలా జరుగ కూడదు" అనుకుంది లలిత.

ఆ రోజుసాయంత్రంకూడ అతనుకని పించలేదు. వంట పరద్యానంగా చేసింది రాత్రి సుందర్రావు" లలితా! ఏమిటలా ఇవ్వాళంతా పరద్యానంగా ఉన్నావు? అనడిగినా సమాధానం చెప్పలేక పోయిందిలలిత. రాత్రినిద్రకు ఒరుగుతూ అనుకుంది లలిత "నేనెంత మూర్ఖురాల్ని. నేనెందుకింతగా ఇవ్వాళ ఇలాఉన్నాను" అని.

మర్నాడుకూడ అతను కనుపించ లేదు. ఆనాడుకూడా లలిత మనసు చీకాకుగానే ఉండిపోయింది. ఆ రాత్రి నిద్రపోతూ "అతనికి జ్వరం ఎలా గుందో" అని అనుకుంది లలిత.

ఆ మూడోరోజుకూడా అతను కని పించకపోతే చాల గాభరాపడింది లలిత. ఎవరినయినా అడగాలనుకుంది అతని గురించి కాని ఎవర్ని అడగా లన్నా విడియమే. పోనీ ఆ మేడలో ఎవరైనా సంటుంబీకు లున్నట్టయితే మాటలో మాట దొర్లించి అడగవచ్చు. ఆ మేడలో ఉండేది అతనొక్కడే. అత నితో పాటు వంట మనిషి ఒకడు. ఆ వంట మనిషికూడా ఎక్కడుంటాడో, ఎప్పుడు వస్తాడో తెలీదు. మేడింటి అతను ఏంచేస్తూంటాడో లలితకు తెలి యదు. కాని ఉద్యోగం ఏదో చేస్తూ నట్టు కనిపించలేదు లలితకి. ఆ యింట్లో ప్రవేశించి రెండు నెలలు కావస్తున్నా తన భర్త అతనితో పరిచయం సంపా దించకపోవటం, అతనియెడల నేరమనే అనిపించింది లలితకి. అతనింటికిసాయం కాలం పూట చాల మంది కార్లలో రావ టం చూసేది. సాయంత్రం వేళల కిటికీ దగ్గర అతను కనపడకపోతే వచ్చిన వారితో షికారు కెళ్ళి ఉంటాడు కాబోలు అని అనుకునేది. అతనిగురించి లలితకు అర్థమైనదేమిటంటే అతడు చాల ధన వంతుడని, అతనికి ఉద్యోగం చేయ నవసరం లేదని అతని ఉద్యోగమల్లా కిటికీ దగ్గర కూర్చుని ప్రకృతి నారా ధించటం అని.

మర్నాడు పంపుదగ్గర స్నానంచేస్తూ కిటికీవైపు చూసింది. అతను లేడు. స్నానంచేసి బట్టలు విడుస్తూ ఒక్కసారి త్రుళ్ళిపడింది, అతను దొంగతనంగా మరింకెక్కడ నుండైనా తన్ను చూస్తు

న్నాడేమో అన్న అనుమానంతో గబుక్కున చెట్టుచాటుకు పోయి మేడవైపు దొంగతనంగా పరికించి చూచింది. ఎక్కడా లేడతను. తనను దొంగతనంగా అతను ఎక్కడ నుండి చూడటంలేదన్నది నిర్ధారణ చేసికొని నిర్భయంగా నిట్టూర్పు విడిచింది లలిత. స్వేచ్ఛగా ఊపిరి వదలి తన శరీరం వైపొకసారి చూచుకుంది. తనున్న పరిస్థితికి తనకే సిగ్గేసింది. ఒంటిమీద తడి ఆరకుండానే గబగబా చీర చుట్టేసుకొని ఇంట్లోకి పరుగెత్తింది లలిత. జడవేసికొని తిలకం దిద్దుకుంటూ అద్దంలో తన ప్రతిబింబాన్ని చూచుకుంటున్న లలితకు, గుండెల మీదకి దిగిన జాకెట్టు, ఏ మాత్రం వంగినా జాకెట్టులోంచి కనిపించే లోయ ఒకసారి లలితను సిగ్గుపడేటట్టు చేసాయి. "ఇందుకే కాబోలు నావైపు అంత ఇదిగా చూస్తాడతను" అని అనుకుంది లలిత.

అతను కిటికీ దగ్గర చేరక, అతడు ఆమెకు కనిపించక పదిరోజులు దాటి పోయాయి. ఆరోజు సాయంత్రం గది తలుపులు దగ్గరకువేసి కిటికీ ముందు నిల్చుని బట్టలు మార్చుకుంటున్న లలిత ఒక్కసారి త్రుళ్ళిపడింది. అతను కిటికీ దగ్గరే కిటికీ ఊచల్ని పట్టుకొని యథావిధిగా కూర్చుని చూస్తూ ఉన్నాడు. త్రుళ్ళిపడిన లలిత కిటికీ ప్రక్కకుపోయి "అయ్యోయ్యో! ఎంతపనైంది. పూర్తిగా చూశాడు. నన్ను పూర్తిగా చూసేశాడు. ఎంత పొరపాటైంది. ఎప్పటిలాగే అతను లేడనే అనుకున్నానే. అతను చూచే ఉంటాడు ఛీ! ఛీ! ఏం మనిషి? మనిషన్న తరువాత సిగ్గు లజ్జా ఉండాలి. ఒంటిగా ఉన్న ఆడదాన్ని అలా చూడొచ్చా! ఇతడి మీద నేనాతను దయతలిచింది. ఇతనికేనా జ్వరం వచ్చిందని ఎలా ఉందో అని కొట్టుకలాడింది శపించవద్దని ఇతని గురించేనా దేవుణ్ణి ప్రార్థించింది. అంత సిగ్గులేకుండా తనవైపుచూచే ఆ రెండు కళ్ళూ పేలిపోకుండా ఉంటాయా? దేవుడు లేడూ? ఈలాంటి వాళ్ళను శిక్షించక ఊరుకుంటాడా?" అంటూ కుమిలిపోయింది లలిత ఏనాడూ లేని కన్నీరు ఆనాడొచ్చింది. గుండెలో ఏదో గునపాన్ని దిగేసినట్టు అనిపించింది. తనకేదో అన్యాయమైపోయినట్టు, తనదేదో పోయినటు బాధపడింది లలిత వంట ఎలాగో చేసింది.

ఆరోజు ఫస్టు తారీకు. జీతాలిచ్చే రోజు. లలిత భర్తరాక కోసం ఎదురు చూస్తూ ఉండిపోయింది. కంటిలో కన్నీరు కనిపించనీయకుండా ఉండటానికి ముఖం రెండుసార్లు సబ్బుతో కడిగి విచారాన్ని మరచిపోడానిక ప్రయత్నంచేస్తూ ఉండిపోయింది. మనసు మాత్రం చికాకుగానే ఉంది. సుందర్రావు వస్తూనే లలితను గదిలోకి లాక్కుపోయి, నెల జీతాన్ని ఆమె చేతుల్లో ఉంచుతూ కౌగిట్లో ఉక్కిరి బిక్కిరి చేస్తూంటే ఒకసారి విదిలించుకుంది లలిత కిటికీ ప్రక్కకు పోతూ. ఎన్నడూలేని ప్రవర్తనకు విస్తుపోతూ, "లలితా! ఏమైంది? ఏమిటలా ఉన్నావ్? అని అడిగాడు ఆమె దగ్గర కెళ్ళి లాలనగా.

తనను విడిచి ఈ నాలుగు రోజులు ఎలా ఉంటారో?. పసివాడి కంటే అన్యాయం .... ఎప్పుడూ యేదో చెప్తూనే ఉంటారు ఆ కళ్ళు ఎప్పుడూ చిలిపిగా నవ్వుతూనే వుంటాయి..... యేదో చిలిపిమాట అనే యటానికి ఆ గులాబి రెక్కల్లాంటి పెద వులు ఎప్పుడూ తయారుగా ఉంటాయి.... ఆ చేతులు ఎప్పుడూ ఏదో అల్లరి చేస్తూనే వుంటాయి

"ఎంత దయలేనిదానివి సుధా! నీ కోసం నాలుగు గంటలనుంచి క్షణ మొక యుగంగా ఎదురు చూస్తున్నా

"అబ్బ నాల్గు గంటలు కాదు కదా నాల్గు నిమిషాలు కూడా కాలేదు నేను మీ దగ్గరనుంచివెళ్ళి ....ఎప్పుడూ మీ దగ్గరే కూర్చుంటే అత్తయ్య యేమను కుంటుంది చెప్పండి.?"

"ఏమి అనుకోదు. నా కొడుకూ కోడలు చిలకా గోరింకల్లాగ హాయిగా కాపరం చేస్తున్నారని మురిసి పోతుంది. ఇప్పటి నుంచి నన్ను విడిచి ఒక్క క్షణం కూడా ఉండటానికి వీలు లేదు."

"ఎలాగండీ మీతో? ఇంటి పనంతా అత్తయ్య మీదేపడేసి మీతోఇరవై నాలు గంటలూ ఉండిపోనా? ఎవరైనా చూస్తే ఏమనుకుంటారు .... కోడలో చ్చిన అత్తకు సుఖంలేదని నన్ననరా.?"

"ఏమను... అంటారు.... ఈ ప్రపంచ మంటే అంతే సుధా! ఎవరి లోకంలో వాళ్ళను వుండనీయరు. మనం వీళ్ళ మధ్య బ్రతకలేం మనం ఇక్కడ నుంచి వెళ్ళిపోదాం. ఒకక్రొత్త ప్రపంచం లోకి. అక్కడ నువ్వూ నేను తప్ప మరెవరూ ఉండరు." అంతే ....అలా వారు కలల్లోకి వెళ్ళిపోతారు.

సుధ మళ్లీ ఒకసారి ఆవులించింది.

"హడీ హడీ! అంటూ కొమురడు బండి తోలుతున్నాడు. ఒక లయలో గజ్జెలు మ్రోగుతుంటే ఎడ్లు పరుగెడు తున్నాయి.

"ఎంత దూరం వచ్చారాంకొమురా?" అడిగింది సుధ.

'ఎక్కడమా! ....కోసెడుదూరమన్నా దాటలే.... పొద్దుగాల యెల్లిపోవలె! యిగ కాసెయితే కొరకాసు పెట్టినట్లు యెండ. అగో పొద్దుగూక పొడుస్తోంది. మనూరు దగ్గరున్నదా! బువ్వాళ్ళొరకన్నా పోతామో పోమో."

సుధ మళ్ళీ తనలోకంలోకి పోయింది వస్తున్నప్పుడు వారెంత అల్లరి చేసారు.

"ఈఆడవాళ్ళకి తల్లిగారిల్లు లేకపోతే బావుండేది. మాటిమాటికి యిలా బండి తోలించి మా ప్రాణాలు తీసే వాళ్ళు కాదు. ఇప్పుడు వెళ్ళక పోతే ఏంసుధా! నువ్వొచ్చి నాల్గు రోజులు కూడాకాలేదు.

తనకి నవ్వొచ్చింది. తనొచ్చి అప్ప కిటి రెండునెల లయ్యింది. ఉగాదికూడా అక్కడే గడిపింది. నాల్గురోజులన్నా కాలేదు వారికి.

నాన్న మిమ్ముల్నికూడా రమ్మన్నా రట వసేయేం - నాల్గు రోజులుండి మళ్ళా కలిసే వద్దాం."

"అమ్మో! ఆ వూరికే ఒక్కక్షణం కూడా తోచదు. తమరేమో ఎక్కడో స్నేహితురాళ్ళతో, వదినలతో ముచ్చట్లు పెడూ నన్ను మరచిపోతారు....దానికి

"నేను ఎలాగో లేను. బాగానే ఉన్నాను, మీరు మాత్రం కిటికీ వైపు చూడండి." అంది లలిత.

"ఓహో! అతనా?" అన్నాడు చాల తేలిగ్గా.

"ఆ! అతనే మనవైపు కళ్ళలో కళ్ళు పెట్టుకుని చూడటంలే. అతనే" అంది లలిత.

"అతను చూచినా ఫరవాలేదు లలితా!" అన్నాడు సుందరం.

"ఏమిటి మీ ధోరణి. ఊరుకోండి. ఎవరైనా వింటే నవ్విపోతారు. మీకు సిగ్గులేకపోవచ్చు. కాని నేను ఆడదాన్ని" అంది లలిత.

"లలితా! పిచ్చి లలితా! అతను మనలనేకాదు మరెవర్నీ చూడడు" అన్నాడు.

"అంటే? అతను పిచ్చివాడా?"

"అదేంకాదు అతను ఎవర్నీ చూడడు చూడలేడు" అన్నాడు విడమీసిపలుకుతూ.

"అంటే?" అంది ఆశ్చర్యంగా.

"అతనికి కళ్ళు కనిపించవు. రెండు కళ్ళూ పోయాయి."

"నిజంగానా?" అంది లలిత విద్యుద్ఘాతం పొందిన దానిలా.

"అవును అతనొకప్పుడు గొప్ప ఇంజనీరు. ఏదో ఫ్యాక్టరీలో వెయ్యి రూపాయలకుపైగా జీతాన్ని తెచ్చుకునే వాడట. రెండు సంవత్సరాల క్రితం ఫ్యాక్టరీలో ఒకరోజు ప్రేలుడు సంభవించి రెండు కళ్ళూ పోయాయట. అప్పటినుండీ అతనిది చీకటి బ్రతుకే. హైదరాబాదులో కన్నుతీసి కన్నువేసే చికిత్స ఉందని తెలిసిపది రోజుల క్రితం హైద్రాబాద్ వెళ్ళాడట. సాధ్యపడదని చెప్పేశారట, అతను ఈరోజు ఉదయమే తిరిగి వచ్చాడు. మా ఆఫీసరకి దగ్గరి స్నేహితుడట. ఇందుకు 'అతని గురించి చాలా చారాయి సర్లే దానికేం గాని ఏదీ ఒక్క .... ...." అంటూ దగ్గరికెళ్ళాడతను

భర్త మాటలు విని నీరయిపోయింది లలిత. మనసు నిండా అశాంతి నిండిపోయింది.

"వెంటనే ఈయిల్లుమార్చేయరూ?" అంటూ భర్త చేతులోకి ఒరిగిపోయింది లలిత.

లలిత మాటలను అర్థంచేసికోలేని సుందరం మాటలులేనివాడైనాడు. ★

---

తెలివితక్కువ

భార్య : (భర్తతో) నేను బుద్ధిలేక మిమ్మల్ని పెళ్ళి చేసుకొన్నాను.

భర్త : నిజం. నాకు నీ మీద అప్పట్లోవున్న మోజులో ఆ సంగతి గమనించలేదు.

---